# మరీచిక

కథ

అల్లి బిల్లి అనుభూతులకి అక్షర రూపాన్నివ్వలేక అల్లాడిపోతున్న కవి మనసు మల్లే మౌనంగా ఉంది ఆకాశం. అదేం పట్టించుకోకుండా ఆకాశపు ఆవలి అంచుకు హడావుడిగా సాగిపోతోన్న మబ్బుల గుంపుల్లా ఆలోచన్లు సాగిపోతున్నాయి.



ఎన్నో జన్మల క్రిందట స్వర్గంలో పారేసుకున్న జ్ఞాపకమేదో అలవోకగా కిందకి జారినట్టు అపూర్వంగా ఆమెనే చూస్తోన్నాడు ప్రణయ్.

"ఏంటలా చూస్తున్నారు?" అంది నవ్వేస్తూ.

"నిజంగా నువ్వో అద్భుతాన్వి!"

ఆ మాటకి మొదట నవ్వొచ్చినా, ఆ గొంతులో నిజాయితీకి ఆమె గుండెల్లో సన్నటి వణుకు! మనసులో జలపాతపు హోరు!

"మీరేం చేస్తుంటారు?" అంది అతని మూడ్ మార్చటాన్కన్నట్టు.

"నిన్ను ప్రేమిస్తుంటాను!" అన్నాడు స్వప్నంలోలా.

"అయ్ లవ్ యూ" చెప్పాడు మనసు అట్టడుగు పొరల్లోంచి. ఓసారి అతని వంక ఆశ్చర్యంగా చూసి తర్వాత తేలిగ్గా నవ్వేసింది తన సహజధోరణిలో. అదేం పట్టించుకొనే స్థితిలో లేడతడు ఆరాధనగా ఆమెనే చూస్తున్నాడు.

ఉరిటి సురేఖ

"ఏయ్... ఏంటిది? నే సీరియస్‌గా అడుగుతున్నా" అంది తీరిగ్గా కూచుంటూ.

"నేనూ సీరియస్‌గానే చెప్తున్నా. అయ్ లవ్ యూ, అంతే!" పసి పిల్లాడిలా అతడు చెప్తోన్న తీరుచూసి ఆమె కిలకిలా నవ్వింది.

"అది సరే, మీరేం జాబ్ చేస్తుంటారు?' అంది దిండు సర్దుతూ.

"మా నాన్నది వ్యాపారం. మనుషుల బలహీనతల్ని కాష్ చేస్కోటమే వ్యాపార మూలసూత్రం అన్నది నా అభిప్రాయం. అది మోసం, అందుకే అదినచ్చక నేను ఉద్యోగ ప్రయత్నంలో ఈ ఊరొచ్చా" అన్నాడు గంభీరంగా.

"అంటే మీకు వ్యాపారస్థులు నచ్చరన్న మాట" అంది కాలి అందెల్ని కొనగోటితో మీటుతూ.

"సరిగ్గా చెప్పావు"

"అయితే నేనుకూడా నచ్చలేదన్న మాటే" అంది గాజుల్ని గలగల లాడిస్తూ.

"అదెలా అవుతుంది?" గాభరాగా అన్నాడు.

"చూడండి, నే చేస్తున్నదీ వ్యాపారమే. మీరన్నట్టు మనుషుల బలహీనతల్ని కాష్ చేస్కోటమే వ్యాపారమైతే మీ బలహీనతని నే కాష్ చేస్కుంటున్నా. మీకు తెల్సుకదూ నా రేటు గంటకి పదిహేను వందలు" నిర్లక్ష్యంగా చెప్పింది.

"ఒక్కొక్షణాన్కి కొన్ని కోట్లిచ్చినా నీ మనసును కొనలేను! నీ ఒళ్ళమ్ముకుని నువ్ చేస్తోన్న వ్యాపారం మోసం కాదు. అసలది వ్యాపారమే కాదు!నీ కడుపాకలి తీర్చుకోటాన్కి ఎదుటివాళ్ల వయసాకలిని తీరుస్తున్నావు! అయినా నేనిప్పుడు నిన్ను అనుభవించటాన్కి రాలేదు. నాకోసం ఈ గంట వృధా చేస్కున్నందుకు తీస్కో నీ రేటు" అంటూ పదిహేను వందలు మంచంమ్మీద పెట్టి వెనక్కి తిరిగాడు.

ఆ చర్యతో ఆమె హృదయం మెలిపెట్టి నట్టయింది. తక్షణం అతని చేతిని అందుకుని తన సుకుమార బాహువుల్లో బంధించింది.

అతనిలో వింత కలవరం..,అతడి ప్రతి కదలికలోనూ ఆమెకి అవగతమవుతోంది.! ఆమె సన్నిధిలో అతడు లేత ఎండలా మెరుగులు దిద్దుకుంటూ అర్థరాత్రికి ప్రచండ భాస్కరునిలా రూపుదాల్చాడు. అదీ ఆరంభం!

రెండు వారాల తర్వాత-

"ప్రణయ్, నీ అమాయకత్వమే నన్ను కట్టిపడేస్తోంది. ఈ మాయలోకంలో ఎట్లా బతుకుతావో ఏమో?" ఆప్యాయంగా అతని ఫాలభాగాన్ని చుంబిస్తూ అంది.

చీకటి మంచులో తడిసినట్టున్న పక్షి రెక్కల్లాంటి ఆ వాలు కళ్ళతడిని చూస్తూ "మీలో కూడా ఇంత మంచి వాళ్ళుంటారా?" ముంగురులు సవరిస్తూ నెమ్మదిగా అడిగాడు.

"మాలో 'కూడా' అంటే? అసలు మంచాళ్ళుండేది మాలోనే! లేపోతే మాతో సరిసమానంగా తప్పుచేసిన మగాడు దర్జాగా బతుకుతూంటే ఏ మేంమాత్రం సంఘం ఈ సడింపులకు గురవుతాం. అయినా నేరు మెదపం! దీన్ని నేను 'ఊబి' అనుకోను. సంఘాన్కిజడిసి నా తల్లి నన్నా రోడ్డు పక్కన పడేస్తే చేరదీసి పెంచింది ఈ రొంపే! ఎక్కడెక్కోడి నుండో వచ్చి సముద్రంలో కలిసిన నదుల్లాంటి వాళ్ళం మేమంతా. మీ వృత్తులు మీకెంత గౌరవమో మా వృత్తి మాకూ అంతే!" చెప్పింది.

సింధువు బిందువులో పరావర్తనం చెందిన సింధూర కిరణపు మేనితో, అప్రొఫైల్ పోజులో అందంగా కన్పిస్తోన్న ఆమెనే తమకంగా చూస్తూ చెప్పాడతడు.

"అందుకే నువ్వంటే నాకింత ఇష్టం. నీ గత జీవితం నా కనవసరం. ఇప్పటి నుండి నువ్ నాదానివి.రేపే మన ప్రయాణం. సిద్ధంగా ఉండు" ఆమె చేతిని సుతారంగా నొక్కుతూ చెప్పాడు.

"ప్రణయ్ నా మీద నీకున్న వల్లమాలిన ప్రేమ వల్ల అలా అంటున్నావే గానీ మన సంబంధాన్ని ఎవరన్నా ఒప్పుకుంటారా? వద్దు, ఈ అభాగ్యురాలికి అంత భాగ్యాన్ని ప్రసాదించకు, నన్నిలా ఒంటరిగానే వదిలెయ్ ప్లీజ్" నిస్తేజంగా చీకట్లోకి చూస్తూ చెప్పింది.

"డోంట్ బీ సిల్లీ ఇహ ఆ బూజు పట్టిన సిన్మా డైలాగులు వదిలెయ్. ఇదేవన్నా టి.వి. రిహర్సల్స్ అనుకుంటున్నావా?" అన్నాడు ఆమెని నవ్వించటాన్కి ప్రయాత్నిస్తూ.

"ప్రణయ్, ప్లీజ్ అర్థంచేస్కో నీది గొప్ప మనసే కాదనను. కానీ... కానీ... నీ తల్లి దండ్రులూ... పరువూ...ప్రతిష్ట...."

"స్టాపిట్, నీ కిష్టం లేకపోతే లేదని చెప్పు.అంతేగానీ ఇలా అర్థంలేని కారణాల్తో తప్పించుకోవాలని ప్రయత్నించకు" విసురుగా లేచాడు.

"అయ్యో! అలాకోప్పడొద్దు. నువ్ నా ప్రాణం. ఏం చెయ్యాలో చెప్పు."

"దట్స్ గుడ్... రేపు సాయంత్రం ఆరింటికల్లా రైల్వేస్టేషన్ దగ్గర నీకోసం వెయిట్ చేస్తుంటా, అక్కడికిరా" చెప్పికదిలాడు.

అంత వరకూ కడుపు నింపిన ఆ రొంపినీ, వెలిసిన ముస్తాబుల వెన్క విషాదాల్నీ, చీకట్లో దాక్కున్న బజారు మనుషుల నీతినీ అన్నింటికీ భారంగా వీడ్కోలు చెప్తూ అస్తమిస్తోన్న సూర్యుణ్ణి అనుసరించిందామె.

× × × × × ×

## ఆలస్యమైతేనేం...



శేఖర్ కపూర్ దర్శకత్వంలో సినిమా అంటే ఏళ్లతరబడి నిర్మాణం అవుతుందని గతంలో కొన్ని చిత్రాలు నిరూపించాయి.

అప్పుడెప్పుడో మొదలైన దుష్మనీ, టైమ్‌మెషీన్ చిత్రాలు ఇంకా నిర్మాణ దశలోనే మగ్గుతున్నాయి. ఇలాంటి ఆలస్యం గురించిన కామెంట్స్‌కి శేఖర్ కపూర్ స్పందిస్తూ - 'దర్శకుడి విలువుబట్టి నిర్మాణం జరుపుకునే చిత్రం 'మంచి చిత్రం' అవుతుంది. అంతేగానీ 'నటీ నటుల' విలువుబట్టి గబగబా చుట్టేస్తే సినిమాకి ఎలాంటి గ్యారంటీ వుండకపోవచ్చు' అని తనను తాను సమర్థించుకుంటున్నాడు.

- మౌర్య.

"ఒరేయ్ ప్రణయ మూర్తీ, మొత్తాన్కి సాధించావ్ రా! మాంచి క్లాసు సరుకుని ఫ్రీగా పదిహేన్రోజులు అనుభవించావ్. రీయల్లీ యూ ఆర్ గ్రేట్"

"మాట అంటే మాటే. ప్రణయ మూర్తి పందెం వేసాడంటే గెలవాల్సిందే. ఆడదాని బలహీనత ప్రేమ! దాన్ని కాష్ చేస్కోడమే మగాడి గొప్పతనం!" అంటూ గెల్చిన పాతిక వేలు జేబులో పెట్టుకున్నాడు ప్రణయ్.

దగాపడ్డ ఆడదాని కేకలా రైలు కూసింది. వెళ్ళిన రైలు వంక వెర్రిగా చూస్తూ ఒంటరిగా నిల్చుందామె.

మనషుల బలహీనతల్ని కాష్ చేస్కోవడమే వ్యాపారం.మరి ప్రేమ....!?




'అమృత్ కిరణ్' కార్టూన్స్ పోటీలో కన్సోలేషన్ బహుమతి పొందిన కార్టూన్